
మీరాలంమండి ఘటాల ఊరేగింపులో సంఘసేవకుడు, వ్యాపార వేత్త దిడిగే జయంత్


గోల్కొండ కోటలో అమ్మవారి ఊరేగింపు


దోర్‌బస్తీలో.. మెట్టు సాయి, వినోద్ చౌగ్లే, దత్తు పోల్ తదితరులు

# ఘటం.. వైభవం

- కనుల పండువగా కొనసాగిన సామూహిక ఘటాల ఊరేగింపు
- అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికిన ప్రముఖులు
- పోలీసుల భారీ బందోబస్తు

వాడవాడలా అమ్మవారి సామూహిక ఘటాల ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి ఘటాల పరిసమాప్తి ఊరేగింపులో ఆయా ఆలయాలకు చెందిన ఉత్సవాల నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్యాండ్ మేళాలు.. డప్పు చప్పుళ్లు.. మంగళ వాయిద్యాలతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు దారిపొడవునా ఆకట్టుకున్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


బంగారు బోనమెత్తిన జోగిని అవిక




చార్మినార్ వద్ద ఆహార పదార్థాలు అందజేస్తున్న మజ్లిస్ పార్టీ ఓబీసీ ఇన్‌చార్జి దీపేష్ వర్మ, సాహిల్ అక్బర్


ఘటానికి పూజలు నిర్వహిస్తున్న గాజుల అంజయ్య




వాల్మీకినగర్‌లో.. సతీష్‌బిడ్ల

## సైడ్ లైట్స్

చార్మినార్: పాతబస్తీలో సోమవారం రాత్రి మాతేశ్వరీ ఘటాల సామూహిక ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది.

- బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు ఉత్సవ నిర్వాహకులు పూర్తిగా సహకరించారు.
- చార్మినార్ వద్దకు సాయంత్రం 6.25 గంటల వరకూ మాతేశ్వరి ఘటాల ఊరేగింపు రాలే దు.
- రాత్రి 6.30 గంటలకు అక్కన్న మాదన్న ఆలయ అమ్మవారి ఘటం చేరుకుంది.
- అంబారిపై ఊరేగింపుగా వచ్చిన అమ్మవారి ఘటాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.
- ప్రధాన ఆలయాల వద్ద భవిష్యవాణి (రంగం) కార్యక్రమం అనంతరం దేవీ ఘటాలను భారీ ఊరేగింపు నిర్వహించారు.
- చార్మినార్ వద్దకు ముందుగా అక్కన్న మాదన్న ఆలయ అమ్మవారి ఘటం చేరుకుంది.
- అక్కన్న మాదన్న అమ్మవారి ఘటం అంబారీపై చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం ద్వారా ముందుకు వెళ్లింది.
- మీరాలంమండి ఆలయ ఘటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
- మీరాలంమండి మహంకాళి ఆలయ ఘటాలు చార్మినార్ వద్ద దాదాపు గంట పాటు భక్తులకు కనువిందు చేశాయి.
- లాల్‌దర్వాజా మోడ్ నుంచి గుల్జార్‌హౌజ్ వరకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, బస్తీ సంఘాలు, స్థానికవాసులు స్వాగత వేదికలను ఏర్పాటు చేసి అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికారు.
- మహానగర తాగునీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.
- దారి పొడవునా ఏర్పాటు చేసిన స్వాగత వేదికల పైనుంచి ప్రజాప్రతినిధులు, అధికార, అనధికార ప్రముఖులు అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికారు.
- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రాతో కూడిన పోలీసు అధికారుల బృందం ఊరేగింపు పొడవునా నడుచుకుంటూ బందోబస్తును పర్యవేక్షించారు.
- భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో మధుసూదన్ యాదవ్, ప్యారసాని వెంకటేష్, మల్లేష్ యాదవ్ తదితరులతో పాటు పలువురు చార్మినార్ వద్ద అమ్మవారి ఘటాలకు స్వాగతం పలికారు.




సర్వ మత ప్రార్థనలు


మీరాలంమండి అమ్మవారి ఘటానికి స్వాగతం పలుకుతున్న పీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి తదితరులు

విష్ణు మూర్తి ఘటం



వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌సింగ్, పప్ప మాత్రే


దర్బార్ మైసమ్మ ఆలయంలో..


ఉత్సవాల్లో గోషామహల్ బీఆర్‌ఎస్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు, కార్పొరేటర్ లాల్ సింగ్


గౌలిగూడ మహంకాళి ఆలయం వద్ద భవిష్యవాణి వినిపిస్తున్న దృశ్యం


గజానన వ్యాయామశాల మాత్తేశ్వరీ పోచమ్మ, మహంకాళి ఘటం


ఫలహారం బండి ఊరేగింపులో.. హరిప్రసాద్, సందీప్ సాయి, గోపాల్ తదితరులు


సీబీబీ క్వార్టర్స్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఆదర్ల మహేశ్ తదితరులు


గౌలిపురా భారత మాత ఆలయంలో..


నల్ల పోచమ్మ ఘటానికి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నేత తిరుపతి శ్రీనివాసరావు


పటేల్‌నగర్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద సర్వేశ్, శ్రీనివాస్ తదితరులు


కంచరబస్తీలో.. నరేష్‌కుమార్, లక్ష్మణ్ యాదవ్, నాగేశ్వర్ తదితరులు

## ‘రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటా’

చార్మినార్: రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని మాతంగి స్వర్ణలత భరోసా ఇచ్చింది. ఈసారి వర్షాలు దండిగా కురుస్తాయని.. రాష్ట్రం పాడి పంటలతో కళకళలాడుతుందన్నారు. సోమవారం మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో రంగం కార్యక్రమం సందర్భంగా ఆమె భవిష్యవాణి వినిపించింది. ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో ప్రతి సంవత్సరం భవిష్యవాణి వినిపించే స్వర్ణలత కొన్నేళ్లుగా మీరాలంమండి ఆలయంలోనూ భవిష్యవాణి వినిపిస్తోంది. ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ..కొంత మంది సంఘవిద్రోహ శక్తులు దేశ విదేశాల నుంచి డ్రగ్స్‌ను రవాణా చేస్తూ యువత జీవితాలు నాశనం చేస్తున్నాయన్నారు. వీటి బారి నుంచి కాపాడాలని కోరిన


మీరాలంమండి ఆలయంలో భవిష్యవాణి వినిపిస్తున్న స్వర్ణలత

వెంటనే ఆమె స్పందిస్తూ ఇప్పటికే ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని.. యువతను సన్మార్గంలో నడిపిస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య వేసిన పలు ప్రశ్నలకు స్వర్ణలత బదులిచ్చారు.

## యువతకు గండాలు పొంచి ఉన్నాయి

లంగర్‌హౌస్: బుజిలి మహంకాళీ ఆలయం వద్ద ఆలయ చైర్మన్ భోగి పరమేష్‌కుమార్ సమక్షంలో బైండ్ల మేఘరాజు, శివశంకర్ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రంగం భవిష్యవాణి కార్యక్రమం నిర్వహించారు. జోగిని అనురాధ భవిష్యవాణి చెబుతూ కులాలు వర్గాలు, రాజకీయాలు ఇవన్నీ వదిలి ఐకమత్యంతో అందరూ ఆలయాల వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నారు. ఐకమత్య లోపం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పెను ప్రమాదాలు జరుగుతాయన్నారు. నేటి యువతకు గండాలు పొంచి ఉన్నాయని, ప్రతి ఆదివారం ఆలయాల వద్ద గండి దీపాలు వెలిగించి సమస్యను దూరం చేసుకోవాలన్నారు.


భవిష్యవాణి వినిపిస్తున్న జోగిని అనురాధ

**జోగిని వివాహం..**

ఇక్కడ భవిష్యవాణి చెప్పే రేవతమ్మ ఇటీవల మృతి చెందడంతో ఈ సంవత్సరం నుంచి భవిష్యవాణి చెప్పడానికి వచ్చిన జోగిని అనురాధ ఇక్కడ అమ్మవారి ఆలయంలో స్వయం వివాహం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను క్రీడల్లో ప్రోత్సహించాలి



గన్‌ఫౌండ్రీ: జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలను కొల్లూరులోని గుడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కోచ్ ప్రియాంక మాట్లాడుతూ.. చిన్నారులను పాఠశాల స్థాయి నుంచే క్రీడల వైపు మక్కువ కల్పించేలా ప్రోత్సహించాలని సూచించారు. కళాపత్రు అకాడమీకి చెందిన 29 మంది విద్యార్థులు 85 మెడల్స్‌ను సాధించడం విశేషమని కొనియాడారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు.

## కరుణాకర్ సేవలు వెలకట్టలేనివి


దేవర కరుణాకర్ కుటుంబ సభ్యులతో గవర్నర్ బండారు దత్తాత్రేయ

గోల్కొండ: దివంగత నేత, గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ సేవలు వెలకట్టలేనివని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం ఆయన గుడిమల్కాపూర్ గాయత్రీనగర్‌లోని దివంగత నేత కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలకు పైగా దివంగత కరుణాకర్ పార్టీ పటిష్టానికి కృషి చేశారన్నారు. బీజేవైఎం నాయకులు దేవర వంశీ, బీజేపీ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాలుష్య రహిత నిర్మాణాలను స్వాగతిద్దాం


చర్చలో అజాని ఏసీసీస ప్రతినిధులు

లంగర్‌హౌస్: నేటి సాంకేతిక విధానంతో కాలుష్య రహిత నిర్మాణాలకు పెద్దపీట వేద్దామని మహేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కల్యాణ్ రామ్ అన్నారు. అదానీ సిమెంట్, ఏసీసీ, అంబుజా సిమెంట్, ఇండియా కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్(ఐసీఐ)తో కలిసి సంయుక్తంగా హైదరాబాద్‌లోని మందార్ రెస్టారెంట్‌లో ఎంబెడెడ్ సెన్సార్‌లను ఉపయోగించి ‘కాంక్రీట్ నిర్మాణాల జీవిత చక్రాన్ని పర్యవేక్షించడం’అనే అంశంపై కాంక్రీట్ టాక్‌ను నిర్వహించారు. కాంక్రీట్ నిర్మాణాల జీవిత చక్రాన్ని పర్యవేక్షించడానికి ఎంబెడెల్ సెన్సార్‌లను ఉపయోగించే వినూత్న విధానంపై తన నైపుణ్యాన్ని పంచుకున్న మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ కల్యాణ్‌రావు ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవంతో ముందుకు వెళ్తుందన్నారు. ఐసీఐ చైర్మన్ వెంకటేశ్వర రావు, టెక్నికల్ హెడ్ ఏడుకొండలు, ఏరియా మేనేజర్ ఆరిఫ్ షేక్, టెక్నికల్ సర్వీసెస్ ఇంజినీర్ తౌసీఫ్ నజీర్, పి.వెంకటేశ్వర్లు, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ అవినాష్, దానిష్, నర్సింహ పాల్గొన్నారు.

## ‘వైద్య ఆరోగ్యశాఖ బదిలీల్లో ‘టీఎన్జీఓస్’కు సంబంధం లేదు’

అబిడ్స్: వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో జరుగుతున్న బదిలీలపై టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్‌కు ఎలాంటి సంబంధం లేదని సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. కొంత మంది ఉద్యోగులు తమ స్వార్థం కోసం తమ సంఘం పేరును దుర్వినియోగం చేస్తూ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలతో పాటు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల బదిలీలలో కూడా తమ యూనియన్‌కు ఎలాంటి సంబంధం ఉండదని వారు వెల్లడించారు. ఏ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగుల బదిలీలను ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపడుతారని వారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు కర్ణన్ ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నారని మారం జగదీశ్వర్, ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ తెలిపారు. కొంతమంది స్వార్థపరుల వల్ల ఉద్యోగులకు అన్యాయం జరుగుతుదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ యూనియన్ పట్ల తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అబిడ్స్: భూలక్ష్మి మాత ఆలయ నిర్వాహకుడు బాబుగురుపై దాడికి పాల్పడిన షాహినాయత్‌గంజ్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ నాయకులు గోవింద్‌రాఠీ, జిగ్నేష్ జోషి, కొల్లూరి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంజే బ్రిడ్జి వద్ద ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఏడాదిలానే బేగంబజార్, ఛుడి బజార్ మీదుగా ఆదివారం అర్ధరాత్రి వేళ ఊరేగింపు నిర్వహిస్తున్న బాబుగురును షాహినాయత్‌గంజ్ పోలీస్ కానిస్టేబుల్ నరేష్ చౌహాన్ దాడి చేశారని వారు ఆరోపించారు. ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి బాబుగురును పట్టుకోగా నరేష్ చౌహాన్ దాడిచేసి ఊరేగింపును అడ్డుకున్నారన్నారు. హిందూవులపై కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడులు జరుగుతున్నాయన్నారు. బాబుగురుపై దాడిచేసిన ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి, కానిస్టేబుల్ నరేష్ చౌహాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బాబుగురు మాట్లాడుతూ..తనపై దాడిచేసిన ఎస్ఐ, కానిస్టేబుల్‌పై కేసులు నమోదు చేయాలన్నారు.

**బాబుగురే దాడి చేశారు: ఇన్‌స్పెక్టర్..**

ఊరేగింపులో అర్ధరాత్రి వేళ బాబుగురే తమ పోలీసులపై దాడి చేశారని షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ బాలు చౌహాన్ వివరించారు. తమ కానిస్టేబుల్ కాలర్ పట్టుకున్న బాబుగురుపై కేసు నమోదు చేశామని తెలిపారు. డ్యూటీలో ఉన్న పోలీసులపై దాడి చేయడంతో పాటు ఇష్టారాజ్యంగా నోటికి వచ్చినట్లు దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## సత్తా చాటిన మైరా జైన్



గన్‌ఫౌండ్రీ: సామరెడ్డి సుదర్శన్‌రెడ్డి మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన మైరా జైన్ సత్తా చాటింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లలో తమ ప్రత్యర్థులపై భారీ ఆధిక్యంతో విజయాన్ని కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలే ఆకాంక్షించారు.

## సన్మానం

గోల్కొండ: తెలంగాణలో బీజేపీ బలియమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఉలేపే రాకేష్‌కురుమ ఆయనను కలిసి సన్మానించి అభినందించారు.